
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 330 | బుధవారం 15 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# రేపు కర్నూలుకు ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ పర్యటనపై ఎంపీ, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- భద్రత కట్టుదిట్టం చేసిన యంత్రాంగం
- పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన పలువురు మంత్రులు







**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 15):**

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం వెళ్లి అక్కడ స్వామివార్లను దర్శించుకుంటారు. మొక్కుల అనంతరం కర్నూలు చేరుకొని 'సూపర్ జీఎస్టీ –% సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, - మిగతా2లో

## బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత..

# తన్నుకున్న నేతలు



- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు
- ఆర్.కృష్ణయ్య వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు
- ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం

# రేపు రాయలసీమలో వర్షాలు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 15):**

రాష్ట్రంలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో గురువారం అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి 35%–%45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని హెచ్చరించింది.




# ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరిన మంత్రి కందుల దుర్గేష్




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 15):**

గుజరాత్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ లో అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో 2వ రోజు జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ఏపీ ప్రతిపాదనలు సమర్పించిన మంత్రి కందుల దుర్గేష్. తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని అభ్యర్థన. త్వరలోనే తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా అభివద్ధి చేస్తామని కేంద్రం హామీ. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు. మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతప్తి వ్యక్తం వేసిన కేంద్ర మంత్రి - మిగతా2లో

# గూగుల్ పెట్టుబడులపై సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 15):**

వైజాగ్ పేరులో గూగుల్ లోగో ప్రతిబింబించేలా డిజైన్ చేసిన పోస్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ట్వీట్ చేశారు. గూగుల్ లోగోలో జీను చేర్చి సముద్రతీరాన్ని బ్యాక్ గ్రౌండ్‌లో ఉంచి పోస్టర్ విడుదల చేశారు. 15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ పెట్టుబడితో దేశం చూపు వైజాగ్ వైపు. దీనిని ప్రతిబింబించేలా వైజాగ్‌కు గూగుల్ అంటూ... వైజాగ్ పేరును, గూగుల్ లోగోను పోస్ట్ చేశారు సీఎం చంద్రబాబు.




# కేసీఆర్‌పై పోరుబాట!



- నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా.. కవిత సంచలన ప్రకటన
- జాగృతి జనం బాట పేరుతో యాత్ర.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుంది
- ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటాం
- జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతా
- సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటాం

# కేసీఆర్‌పై పోరుబాట!

**హైదరాబాద్:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.

**అది కరెక్ట్ కాదు...**

కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర



ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కుట్రతో బయటకు పంపారు...**

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.

**ప్రభుత్వంపై విమర్శలు..**

ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

**రాజీనామాపై...**

'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

**యాత్ర పోస్టర్ విడుదల**

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**– ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎన్ఎండి ఫిరోజ్**

**అంకుశం ప్రతినిధి నంద్యాల: అక్టోబర్ 15:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రేపు (అక్టోబరు 16, గురువారం) ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కర్నూలు నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగ మయూరి వెంచర్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లు , వార్డు ఇంచార్జి లు




మరియు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల టిడిపి రాష్ట్ర పరిశీలకులు ఆలం నర్సం నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు హాజరవుతున్న ఈ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, నంద్యాల నియోజకవర్గం నుండి సభకు తరలివెళ్లే ఏర్పాట్ల గురించి, ఇతర అంశాల గురించి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లకు వారు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సభకు సంబంధించిన స్టిక్కర్లను విడుదల చేశారుఈ సమావేశంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కౌన్సిలర్లు కండే శ్యాం సుందర్ లాల్, శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు

## వైద్య విజ్ఞాన అవగాహన

# సదస్సు లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**క్యాన్సర్ పై అవగాహన చాలా అవసరం**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 15:** అక్టోబర్ మాసం ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవం లో బాగంగా బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్ ) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజమండ్రి డెల్టా హాస్పిటల్ కు చెందిన శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ రిమ్మలపూడి నితిన్,క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ పాల్గొని పీఎంపీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ నితిన్ మాట్లాడుతూ క్యాన్సర్ శస్త్రచికిత్స విధానాలలో అధునాతన చికిత్స అయిన రోబోటిక్ విధానం తో అతి తక్కువ రక్తస్రావం తో,అతి తక్కువ నొప్పి తో చికిత్స




అందించవచ్చని తెలిపారు,ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోందని క్యాన్సర్ ను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం చాలా ముఖ్యమని అన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ ప్రాణాంతకమైన ఈ క్యాన్సర్ల పై అవగాహన చాలా అవసరమని,క్యాన్సర్ కు కారణమయ్యే అనేక కారణాలలో పర్యావరణం, జీవనశైలి లో మార్పులు,ప్లాస్టిక్ వినియోగం సంబంధిత కారణాలతోనే 80 నుంచి 90 శాతం ఈ వ్యాధి బారిన పడుతున్నారని, మున్ముందు ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ కేస్ ఉండే పరిస్థితి రావచ్చని అన్నారు.రొమ్ము క్యాన్సర్ నివారణకు మహిళలు స్వీయ పరీక్ష ద్వారా వ్యాధిని కనుగొనవచ్చని అన్నారు.పల్లెల్లో ప్రథమచికిత్సలు అందించే పీఎంపీలు క్యాన్సర్ పై ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి దేవానందం,జిల్లా కోశాధికారి పి చిన్ని,మండల కార్యదర్శి డి సాయిరామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టీ శ్రీనివాస్,రాయవరం మండల అధ్యక్షులు ఎన్వీ రమణ , ఆసుపత్రి మేనేజర్ క్రాంతి కుమార్,ఎన్ఎస్ చలం,పీబీ సుబ్రహ్మణ్యం,పీటీఎల్ నారాయణ, కేఎస్ఎన్ మూర్తి,ఎన్ నరేంద్ర రెడ్డి లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్‌తో పేపర్ కరెక్షన్

**హైదరాబాద్ :** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లకీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు. ఇందుకోసం లిలిలి.ణతీజీటవఎవ.జీతి.ఇనీఎ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది. శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగిం ది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది.అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చం టున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా 'గ్రేడ్ మీ



ఏఐను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు

## రేపు కర్నూలుకు ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

అధికారులు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి గారు ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు. తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు పిలుపునిచ్చారు.

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

-మొదటిపేజీ తరువాయి

గజేంద్ర సింగ్ షెకావత్. ఉదయ్ పూర్ : గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్ లుగా తిరుపతి, విశాఖల అభివద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో కేంద్ర పర్యాటక, సాంస్కతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతప్తి వ్యక్తం చేశారు.

## బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత.. తన్నుకున్న నేతలు

-మొదటిపేజీ తరువాయి

జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయం లో గుజ్జ కృష్ణ ను హోదాను మరిచి పక్కకు తోసాడు.జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా,వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉధృతంగా మారి ఒకరిపై ఒక్కరు చేయి చేసుని నానా భీబత్సం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అద్యక్షుడు రామచంద్రా రావు జోక్యం తో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం

## రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ చీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్దించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్థానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్థానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపధ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త చిక్కు

-మొదటిపేజీ తరువాయి

చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలు ఉపయోగించడం లేదని, మరికొన్ని అప్పులు చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలను హోల్డ్?లో పెట్టడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాసిపేట మండలం బుగ్గగూడెం గ్రామానికి చెందిన పెద్దులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం స్లాబ్? వరకు పూర్తయింది. ప్రభుత్వం నుంచి వచ్చే మూడో బిల్లు రూ.2 లక్షల కోసం కార్యదర్శి, ఏఈ ఫొటో తీసి యాప్?లో నమోదు చేశారు. అయితే వారికి రూ.2 లక్షలు జమ కావాల్సి ఉండగా సాంకేతిక లోపంతో రూ.4 లక్షలు బ్యాంకు ఖాతాలో జమైనట్లు మొబైల్?కు సమాచారం వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై అకౌంట్?ను హోల్డ్?లో పెట్టి మిగతా నగదు ప్రభుత్వ ఖాతాలోకి జమ

# ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి లేకుండా చూడాలి

**- కనగానపల్లి మండల అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ పై అవగాహన కల్పించాలని ఆదేశం**





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15:** రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పేదలకు నిర్మించే ఇళ్ల నిర్మాణంలోగత ప్రభుత్వంలో జరిగినట్టుగా ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, వ్యవసాయం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, పౌరసరఫరాలు, రెవెన్యూ, ప్రాథమిక విద్య, విద్యుత్, డీఆర్డీఏ వెలుగు పథకం, స్త్రీ, శిశు సంక్షేమం, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరిగింది. తాగునీరు, పారిశుద్ధ్యం గురించి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చేయాలన్నారు. కేవన్ పాళ్యం, నెమలివరం ఎస్సీ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కింద డబ్బు అందని వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. 433 మందికి ఇంకా మంజూరు చేయించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి స్థాయిలో జరగాలన్నారు. గృహనిర్మాణశాఖ పై సమీక్ష నిర్వహించిన సమయంలో బిల్లుల ఆలస్యం గురించి చర్చించారు. ఒక ఇంటికి ఇంత డబ్బు వసూళ్లు చేస్తున్నట్టు కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు మీద ఆరా తీశారు. అయితే ఎక్కడా డబ్బు తీసుకోలేదని అధికారులు తెలిపారు. లబ్ధిదారులను కూడా పూర్తిగా అవగాహన కల్పించాలని.. ఎక్కడా ఎవరికీ డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో బిల్లులు కూడా త్వరగా మంజూరు చేయాలన్నారు. ఎలకుంట్ల, మద్దలచెరువు తాండ పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని విద్యాశాఖ అధికారులు కోరగా.. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. విద్యుత్ శాఖ విషయానికొస్తే.. మండలంలో మొత్తం 30విద్యుత్ పోల్లు అవసరమని అధికారులు చెప్పారు. పీఎం సూర్య ఘర్ పై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో రుణాలు తీసుకున్న కొందరు మహిళలు చెల్లింపులు చేయడం లేదని చెప్పగా.. వారిని వెంటనే పిలిపించి అవగాహన కల్పించాలని డీఆర్డీఏ అధికారులకు అప్పగించారు. కోనాపురం, నర్సంపల్లి, వేపుకుంటలో సచివాలయం కోసం స్థలాలు కావాలని పంచాయతీ రాజ్ అధికారులు కోరగా.. వెంటనే అందుకు సంబంధించిన స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే మండలంలో ఎక్కడా భూ సమస్యలు ఉండకూడదన్నారు. మరోవైపు జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో చేపట్టిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార వర్గాలను కూడా కలిసి జీఎస్టీ తగ్గింపుపై బోర్డులు ప్రదర్శించేలా చూడాలన్నారు...

# శిరిడి సాయి బాబా చేసిన సేవలు మనకు స్ఫూర్తి

**- అన్నదానంతోనే కర్మలు నిర్మూలన**

**- అచ్యుతానంద బాబా**





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15 :** షిరిడి సాయి సచ్చరిత్ర చెప్పిన విధంగా అన్నదానము తోనే మన కర్మలు తొలుగుతాయని ప్రతినిత్యం అన్నదానం చేయడం ద్వారా మన పాపాలు , కర్మలు తొలగిపోయి మంచి జరుగుతుందని శ్రీ అచ్చుతానంద బాబా తెలిపారు. ఈ దినం ఇంగ్లీషు నెలల ప్రకారం అక్టోబర్ 15వ తేదీన1918 సంవత్సరం విజయదశమి నాడు శిరిడి సాయిబాబా తన దేహాన్ని విడిచిపెట్టి పెట్టినారు .

ఈరోజు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడి సాయి పుణ్య తిధి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అన్నదాన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షిరిడి నుంచి విచ్చేసినటువంటి శ్రీ అచ్చుతానంద బాబా చెన్నైకి వెళ్తూ మార్గమధ్యమంలో అనంతపురంలో విచ్చేసి సాయి ట్రస్టు నిర్వహిస్తున్న నారాయణ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. . ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది కులాలకు మతాలకు అతీతంగా షిరిడి సాయిబాబాను పూజిస్తున్నారని మత సామరస్యం ను చాటిన వ్యక్తి శిరిడి సాయిబాబా అని ఇప్పటికీ ఎంతో మంది భక్తులకు తన లీలలు చూపిస్తున్నారని స్వామీజీ అన్నారు. సాయి ట్రస్ట్ సేవలు అమోఘమని మరి మీ సేవా కార్యక్రమాలను చేయడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు ఆర్థిక వనరులు లభించాలని బాబాను ప్రార్థించారు అనంతరం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ స్వామివారిని సన్మానించి ఆశీర్వచనం అందుకున్నారుఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రామ్ కుమార్ ,రాఘవేంద్ర విజయభాస్కర్ , ఫనింద్ర తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు కాలువలకు మరమ్మత్తులు



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 15 :** పీఏబీఆర్ కుడికాలువ ద్వారా సాగునీరు చేస్తున్నారు ఇందులో భాగంగా కాలువల్లో ఉన్న ముళ్ళకంపలను తొలగించడానికి ఎగుడు, దిగుడులను సరిచేయడానికి జేసీబీలతో చేస్తున్న మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, తెలుగు యువత మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి లతో కలిసి బుధవారం మండలంలోని గొల్లపల్లి వద్ద పరిశీలించారు. జనవరికల్లా పీఏబీఆర్ ద్వారా కుడికాలువకు నీళ్లు వదిలే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.

## మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి




**కనిగిరి అక్టోబర్ 15 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పామూరు రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ గురువారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాసులు రెడ్డికి దుశ్యాలవతో సన్మానించి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి చిత్రపటంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, పార్లమెంటు సభ్యులుగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యువజన నాయకులు మా గుంట రాఘవరెడ్డి, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామమూర్తి, తదితరులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# రేపు శ్రీశైలం కు ప్రధాని నరేంద్ర మోడీ

**- ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు**





**అంకుశం ప్రతినిధి నంద్యాల, అక్టోబర్ 15:** ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లిభద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించ బడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.

# అనంతలో 'కోటి సంతకాల సేకరణ'

**- శిబిరాన్ని ప్రారంభించి తొలి సంతకం చేసిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 15 :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలో 'కోటి సంతకాల సేకరణ' ప్రజా ఉద్యమం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ప్రత్యేక శిబిరం.. తొలి సంతకం చేసిన అనంత వెంకటరామిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ మేయర్ వసీం ఉపమేయరు విజయభాస్కర్ రెడ్డి అనంత చంద్రారెడ్డి అమర్నాథ్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి పరశురాం శ్రీదేవి ప్రవంతి మధుసూదన్ రెడ్డి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రజలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించాలని భావించి రూ. 8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్‌తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే అని అనంత వెంకట్రాంరెడ్డి అన్నారు. లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను హస్తగతం చేయడానికి కుట్ర చేస్తున్నారు. అని అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపించారుకూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలని కోరుతున్నాం.లి అని అనంత వెంకట్రాంరెడ్డి అన్నారు.

## పంపనూరు ఆలయ నిర్మాణానికి అండగా ఉంటా

**- టీటీడీ చైర్మన్ ను కలిసి నిధులు అడుగుదాం**

**- ఆలయ కమిటీ, అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా**

**- ఎమ్మెల్యే సునీతను కలిసిన ఈఓ, డీఈ, పూజారులు**

**- 12కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు.. నిధుల విషయంపై చర్చ**





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15:** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ఆలయ కమిటీ, ఈఓ, డీఈ శ్రీనివాసులు, పూజారులు ఎమ్మెల్యే సునీతను కలిశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేతో కలిసి పలు అంశాల పై చర్చించారు. మొత్తం ఆలయ నిర్మాణానికి 12కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని వివరించారు. ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఎంత నిధులు, కామన్ గుడ్ ఫండ్ నుంచి ఎంత నిధులు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే ఆలయం తరుపున కొంత మొత్తం మ్యాచింగ్ గ్రాంట్ ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వారు తెలిపారు. మిగిలిన నిధులకు సంబంధించి ఎలా చేయాలన్న దానిపై చర్చించారు. దీనిపై త్వరలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలుద్దామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. ఆలయానికి కావాల్సిన నిధులు తెప్పించేలా కృషి చేస్తానన్నారు.

## ఏపీఐఐసీ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిప్రభుత్వ కార్యక్రమాలను ఆయాశాఖలద్వారాసమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్షిప్ డ్రైవ్ లో భాగంగా రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరగాలని సూచించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మంచి వాతావరణం తో పారిశ్రామిక వాడల ఏర్పాటు పెట్టుబడిదారుల కు ప్రభుత్వ నిబంధనల మేరకు సహకారాలు అందించుట తదితర అంశాలలో ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మరి ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో పరిశ్రమల అభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి నుండి నవంబర్ 15 వరకు ఒక నెల రోజులపాటు జిల్లావ్యాప్తంగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్ షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు మరియు పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత పారిశుద్ధ్య చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారితో పాటు ఏపీఐఐసీ అనంతపురం శాఖకు సంబంధించి ఎస్.వి.ఎస్.ఎస్. నాగ కుమార్. జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ. మల్లికార్జున మేనేజర్, జి. శివ మోహన్ కృష్ణ, జూనియర్ మేనేజర్. ఎం.వి. సాయి సాగర్, సీనియర్ ఐటి అసోసియేట్, సోమశేఖర్ జూనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు.



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 15:** రాయలసీమలోని కర్నూల్లో హైకోర్టు బెంచ్ కావాలని ధర్మవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు మూడు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి డిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు నూరుల్లా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కర్నూల్లో హైకోర్టు బెడ్జి పెట్టాలని ఎన్ని వెనుకలు చేసినా ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఉండడం వల్ల రాయలసీమ ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన న్యాయవాదుల సమస్య మారడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వానికి నిరసనగా కోర్టుకు మూడు రోజులు బహిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## భూమి పూజ చేసిన రెండు రోజుల్లోనే తారురోడ్డు పూర్తి



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 15:** మండల పరిషత్తుకు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ. 6లక్షలు బుక్కచెర్ల గ్రామానికి కేటాయించగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తుల కోరిక మేరకు శ్రీ నల్లలమ్మ దేవత ఆలయం నుంచి 800మీటర్ల మెయిన్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణానికి నాలుగు రోజుల క్రితం టీడీపీ మండల ఇన్చార్జి ధర్మవరం మురళి మండలాధికారులతో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్ సోమర నారాయణస్వామి బుధవారం తారు రోడ్డు పూర్తి చేయించారు. కొన్నేళ్ల క్రితం నుంచి నల్లలమ్మ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు గుంతలు పడినా ఎవరూ పట్టించుకోలేదు. తారు పూర్తయి రాకపోకలకు ఇబ్బందులు తీరడంతో ఎమ్మెల్యే సునీతకు టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, ఓబులేసు, కురువ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి ఓబులేసు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించండి


- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- కలెక్టర్ ఓ ఆనంద్అధ్యక్షతన జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం
- హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, కమిటీ సభ్యులు



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15:** అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో గతం కంటే సౌకర్యాలు మెరుగుపడ్డాయని రోగులకు మెరుగైన వైద్యం అందుతోందని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఛైర్మన్ గా ఉన్న కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కో ఛైర్మన్ హోదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్, డిఎంహెచ్వో, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి చర్చించారు. మరోవైపు ఆసుపత్రిలో ఉన్న బెడ్స్ కంటే అడ్మిషన్ లో ఉండే పేషెంట్లు ఎక్కువగా ఉన్నారని వైద్యులు ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మెరుగు పరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు ఉండేవన్నారు. గత 10నెలల నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చిందని గతం కంటే ఆసుపత్రిలో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. గత సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో పనులు కూడా జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఇతర సిబ్బందిని త్వరలోనే నియామకాలు జరుగుతాయన్నారు. అవసరమైన ఎక్విప్మెంట్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకొస్తామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిఎంహెచ్వో ఈ.బి. దేవి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత, సభ్యులు కోణంకి గంగారం, విశాలా ఫెర్రర్, రవికాంత్ వెంకటరమణ, రత్నమయ్య, వైద్యులు, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి బైరెడ్డి కోరిక నెరవేరుస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## - రాయలసీమ కరువు కష్టాలు ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పాలన్న బైరెడ్డి ఆకాంక్ష



**అంకుశం న్యూస్ కర్నూల్ అక్టోబర్ 15:** భారత ప్రధాన మంత్రి హోదాలో నరేంద్రమోడీనీ కర్నూలుకు రప్పించి రాయలసీమ కరువు కష్టాలు విన్నవించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రధాన కోరిక. రెండున్నర ఏళ్ల క్రితం బైరెడ్డి రాజశేఖరరెడ్డి భారతీయ జనతా పార్టీలో ఉంటూ కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా ఉండేవారు. కర్నూలు కన్వెంక్షన్ హల్ లో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ 8 జిల్లాల నుంచి రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనీ రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, రాష్ట్ర బడ్జెట్ లో జనాభా ప్రాతిపధికనా రాయలసీమకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని, 2004 రాష్ట్ర విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడ్డ జిల్లాల కోసం ఖుందేల్ తరహా రూ. 50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజ్ నిధులు కేంద్రం విడుదల చేసి అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమను అభివృద్ధి చేయాలని, కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేసిన తెలంగాణలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల, జమ్మలమడుగు వరకు 167%ఖ% జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద రూ. 1200 కోట్లతో కృష్ణానదిపై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన) మంజూరు చేసింది. ఈ తీగల వంతెన వల్ల రాయలసీమ కరువు కు పరిష్కారం ఉండదని, ఐ కానిక్ బ్రిడ్జి స్థానంలో (తీగల వంతెన బదులు) బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 TMC నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు అంది తాగునీరు, సాగునీరు అందుతుందని, శ్రీశైలం ప్రాజెక్టుకు ఈ బ్రిడ్జి కం బ్యారేజ్ రక్షణగా ఉంటుందనీ, తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, నాగర్ కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ లోని 8 జిల్లాల్లో శాశ్వత కరువు నివారణకు ఉపయోగపడుతుందనీ, ఇదిసాధ్యం కావాలంటదేశాభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని, తాను, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డిలం బీజేపీ రాష్ట్ర కమిటీలో ఉన్నాం, బీజేపీ కేంద్రకమిటీ దృష్టికి తీసుకెళ్లి కర్నూలులో బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించి మన రాయలసీమ కష్టాలు మోడీకే విన్నవించుకుందాం అని రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులుగా రాయలసీమ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రశంగించారు. అయితే సాధారణ ఎన్నికలు రావడం, టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డిని టీడీపీలోకి ఆహ్వానించడం, బైరెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరికి నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం, భారీ మెజారిటీతో టీడీపీ ఎంపీగా డాక్టర్ బైరెడ్డి శబరి విజయం సాధించడం విధితమే. ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్. శివ చరణ్ రెడ్డిలు ప్రధానమంత్రి నరేంద్రమోడీనీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం భూ కైలాసంగా విరాజిలుతున్న శ్రీశైలం వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలని ఆహ్వానించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతుల ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటన ఈ నెల 16 వ తేదీ ఖరారు అయింది.దీంతో రాజకీయ అపర చాణుక్యుడు, సుధీర్ఘ పరిపాలన అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను రాష్ట్రాభివృద్ధికి ఉపయోగుంచుకునేందుకు ప్రణాళికవేసి శ్రీశైలం దర్శనం అనంతరం కర్నూలులో భారీ బహిరంగసభ ప్రధానమంత్రి కోసం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కోరికలు నేడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట హామీతో నెరవేరుతాయని ఆశీద్దాం.

# ప్రభుత్వసర్వజనఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం ,అక్టోబర్ 15:** అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వివిధ వార్డులలో తిరుగుతూ అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. తొలుత అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ విభాగాలను తనిఖీ చేసి నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ వార్డులో వైద్య సేవలు, రోగులకు పడకల కేటాయింపు, ఇతరత్రా అంశాలపై సంబంధిత వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆర్థో మరియు అత్యవసర వైద్య చికిత్సల విభాగం వార్డులలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జ్వరాల సీజన్ కాబట్టి వైద్యులు ఇతర సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అన్ని పని వేళల్లో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన దేయమన్నారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తిం చాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రధానంగా త్రాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యం వాహనాల పార్కింగ్, రోగులకు మందుల పంపిణీ , అవసరమైన వైద్య పరీక్షలు చికిత్సల విషయంలో ఆయా విభాగాల వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిటెండెంట్ డా. కేవెల్ సుబ్రహ్మణ్యం, డి సి ఎస్ ఆర్ ఎం ఓ డా. హేమలత, డా. ఆత్మా రామ్ , డా. సతీష్ ,డా. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 15:** ధర్మవరం పట్టణంలోని వైయస్సార్ కాలనీకు చెందిన చేనేత కార్మికురాలు అన్నం రాజేశ్వరి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఐటీడీపీ టీమ్ సభ్యులు ఆనంద్ రెడ్డి విషయం తెలియజేసిన వెంటనే చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు కొత్త పేట సంధా రాఘవ గారికి తెలియజేయగా అందుబాటులో లేనిపక్షంలో కూడా రూ. 10000/- రూపాయలు అందజేయమని కోరగా రాజేశ్వరి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. హరి ప్రసాద్, తోట వాసుదేవ రాయల్, వార్డు నాయకులు తిరుపాలు, రామచంద్ర

## చంద్రబాబుపాలనలో మారనున్న రాష్ట్ర రూపురేఖలు

- గూగూల్ సంస్థ విశాఖకు రాకపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం
- భావితరాల కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తపన.. ఎమ్మెల్యే సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 15:** గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర రూపురేఖలే మారనున్నాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చినట్టుగానే.. ఇప్పుడు వైజాగ్ కు గూగూల్ సంస్థను తీసుకొచ్చారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు, దార్శనికతకు ఇంత కన్నా నిదర్శనం మరొకటి ఉండదన్నారు. ప్రతిష్టాత్మక సాఫ్ట్వేర్ సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఒక్క గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఎఐ హబ్ను ఏర్పాటు చేయడం వలన ఐదేళ్లలో 1లక్ష 33వేల కోట్ల పెట్టుబడులను ఆ సంస్థ పెట్టనుందన్నారు. దీని ద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతి పెద్ద ఎఐ హబ్గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు. 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి లోకేష్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువగా తీసుకురావడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చు కోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రానికి మరిన్ని పెటుబడులు వస్తాయని.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## సుబ్బారాయుడు మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ఘన నివాళి

- సుబ్బారాయుడు రాయలసీమకు చేసిన మేలు మరువలేనిది.



**అంకుశం న్యూస్ కర్నూల్ అక్టోబర్ 15:** ఎడారి లాంటి రాయలసీమకు చుక్క నీరు అందినా బ్రతుకుతాం అన్న ఆశతో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే రాయలసీమ ఉద్యమకారులకు తనున్నానని భరోసా ఇస్తూ, ఉద్యమకారులకు సలహాలు, సూచనలు ఇస్తూ నిజమైన రాయలసీమ బిడ్డగా ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు నిలిచారని, ఆయన మృతి రాయలసీమ ఉద్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయం సాధించేందుకు ప్రతి రాయలసీమ ఉద్యమబిడ్డ పనిచేస్తారని రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం కర్నూలులో మృతి చెందిన రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు పార్థివదేహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేదరికి నిర్మూలన, రైతుకు నీరు అందిస్తే తను బ్రతుకుతూ దేశానికి అన్నం పెడతాడన్నా నమ్మకం సుబ్బారాయుడు ఆలోచన అన్నారు. రాయలసీమలోని అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వంతో కలిసి సుబ్బారాయుడు రూపాకల్పన చేశారాని, కొన్ని సాధించినా మరికొన్ని ప్రభుత్వం వద్ద ప్రతిపాధనలలోనే ఉన్నాయని వాటిని సాధించి సుబ్బారాయుడుకు అంకితం ఇస్తామని, సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం సుబ్బారాయుడు ఆశయం అని వాటిని సాధించేందుకు రాయలసీమ ఉద్యమకారులుగా ముందుంటామని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు ఇస్తే బ్రతుకుతారు అని పాలకులకు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు సాధించి కరువును శాశ్వతంగా తరిమిన నాడే ఇంజనీర్ సుబ్బారాయుడుకు నిజమైన నివాళి అని బైరెడ్డి అన్నారు. రాయలసీమ ఉద్యమనాయుడు సీమ కృష్ణ, వేముల శ్రీధర్ శెట్టి తదితరులు ఉన్నారు.

## వైయస్ జగన్ పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ-మాజీ ఎమ్మెల్యే సత్తి

- అక్కసుతోనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో దోపిడి
- మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి
- పేదలకు వైద్య విద్య దూరం చేసే కుట్ర





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 15:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ జగన్ పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఉద్యమంలా చేపట్టాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, వైయస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి),నాగుమల్ల వీరభద్రరావు (రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు), మండా రాజారెడ్డి(రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి),పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి) (బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్),కేతా తులసి శ్రీనివాస్ (ఎంపీటీసీ సభ్యులు),బొడ్డు ముత్యాలరావు(రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ) ప్రసంగించారు.


## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు..

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 15:** పట్టణ కాలేజీ సర్కిల్ నందు గల డా. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్నాథ్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించి, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడని ,అబ్దుల్ కలాం దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కలాం అని తెలిపారు. జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ "కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి " అని తెలిపారు. ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం బత్తలపల్లి మండల అధ్యక్షులు చైతన్య రెడ్డి,విభాగం నాయకులు చెన్నారెడ్డి,నాగార్జున,దాదు, హస్సేన్, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కలాం ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం.!

-జె.వి.వి జిల్లా కార్యదర్శి ఖాసీంవల్లి



**పోరుమామిళ్ల, అక్టోబర్ 15(అంకుశం పత్రిక):** తుదిశ్వాస వరకు భరత మాత సేవలో తరించి యువత భవిత కోసం తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలాం అని, ఆయన ఆశయాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసీంవల్లి అన్నారు. బాలాయ పల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం కలాం జయంతిని ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసంధర్భంగా ఖాసీం వల్లి మాట్లాడుతూ... పేదరికంపై యుద్ధానికి చదువొక్కటే ఆయుధమన్నారు.దీనికి కలాం జీవితమే ఒక చక్కని ఉదాహరణ అన్నారు. దేశ అభివృద్ధి యువత సృజనాత్మకత, ధైర్యంపై ఆధారపడి ఉంటుందని కలాం విశ్వషించేవారన్నారు. కలాం బోధనలే నేటి యువతకు ఆదర్శ మన్నారు. కావున నేటి విద్యార్థులు ఆయన మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం ఖాసీం వల్లి పిల్లలకు నోటు పుస్తకాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.